Reg. No. 1118. 31.5716 దినపత్రిక అణా.

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO Editor : S. SAMBHU PRASAD

Vol. 29. Andhra Patrika Madras, Tuesday, 23-3-43 No. 310

శ్రీమతి సరోజినీదేవి

ఆరోగ్యస్థితిగూర్చి డాక్టరుల ప్రకటన

పూనా, మార్చి 22:—

శ్రీమతి సరోజినీగారికి నిన్న రాత్రి బాగానే నిద్రపట్టింది. ఈవాళ పొద్దున్న జ్వరం దిగజారింది. అందువల్ల యీవాళ పగలంతా ఆమె ఖుషాసాగానే వున్నారు. కాని యీవాళ రాత్రి మళ్లీ జ్వరం వచ్చింది.

డాక్టరు అభిప్రాయం

డాక్టరు యి. హెచ్. కొయాజీగారు యీవాళ పొద్దున్న పరీక్షచేశారు. "ఇది మలేరియా జ్వరమేకాని దానిలో యిదిగడ్డ రకంలో చేరుతుంది మాత్రం తిత్తిహూడా సరిగా పని చెయ్యడంలేదు. దేవిగారి గుండెలు యింకా చాలానీరసంగానేవున్నాయి. కాని గుండెలు నిన్న యేలాగు వున్నాయో యీ వాళకూడా అలాగే వున్నాయి. నిన్న నేను దేవిగారిని చూచినపుడు నాకుకొంచెం బెంగ కలిగిందిగాని ఆస్థితి యిపుడు దాటిపోయింది. ప్రస్తుతంలో తొందరలేదీ కలుగవుకాని మళ్లీ గడబిడయేమీ కలగదని జంకులేకుండా చెప్పడానికింకాపోల్లేదు."అని యీవాళ పొద్దున్న దేవిగారిని తానుపరీక్ష చేయగానే డాక్టరు కొయాజీగారుచెప్పారు. ఈవాళ సాయంకాలం కొయాజీగారు దేవిగారిని మళ్లీ పరీక్షచేశారు.

"మళ్లీ జ్వరం రాకపోయినా కూడా వారంరోజులదాకా దేవిగారు పరుండేవుండాలి"అనిపూనాలో ప్రకృతిపద్ధతిప్రకారం వైద్యంచేస్తున్న డా॥ డి. కె. మెహతాగారు చెప్పారు. వీరు పూనాలో ప్రకృతి వైద్యశాలలో పెద్ద డాక్టరుగా వున్నారు.

హైదరాబాదు వెళ్లెదరు

దేవిగారు పూనాలోపర్ణకుటిలోయింకా వారంరోజులవరకువుంటారు. తరువాతదక్కను హైదరాబాదు నగరంలో తమ యింటికి వస్తారు. అని హైదరాబాదునుంచి ఒక వార్తవచ్చింది.

డా॥ మూంజిగారికి

శుఱ్ఱువు స్వారివల్ల ప్రమాదం

న్యూఢిల్లీ, మార్చి 22:—

హిందూమహాసభ కార్యదర్శియగు డా॥ బి. యస్. మూంజీగారు నాసికులో బాన్ సుతో మిలిటరీ పాఠశాలవద్దనుఱ్ఱు పుస్వారి చేయుచు, గుఱ్ఱమునుండి పడిపోయెననియు, రెండు ప్రక్కఎముకలు విరిగినవనియు, న్యూఢిల్లీ హిందూమహాసభ కార్యాలయమునకు వార్త వచ్చినది. ఆయన ఉడకనుండి లేచుటలేదు. కొద్దిగా జ్వరము తగులుచున్నది. 2 నెలవరకు ఆయన ప్రజాహిత కార్యక్రమాలలో పాల్గొనజాలరు. (ఆ. ప్రె.)

సర్ హాక్, జాఫరుల్లాగార్లరాక

కరాచీ, మార్చి 22:—

బ్రిటనులో యిండియా హైకమీషనరుగావున్న సర్ అజీజులు హక్కుగారున్ను, సర్ మహమదుజాఫరుల్లా ఖానుగారున్ను లండనునుంచి యీవాళ కరాచీవచ్చారు. ప్రయాణ బడలిక లేకుండా వీరిద్దరున్ను చాలా ఖుషాసాగానేవున్నారు. వీరు కరాచీలో సింధుగవర్నరుభవనంలో బసచేశారు. హక్కుగారు రెండు నెలలు సెలవు పుచ్చుకొని యిండియాకు వచ్చారుగాని యీ రెండునెలలూ పూర్తికాగానే మళ్లీ లండనువెళ్లరనిన్ని మరి చాలా వాళాలపాటు సెలవుపెడతారనిన్నీ ఇంకొకగొప్పతనంవారితో వీరు మళ్లీ సంబంధాన్ని కలగజేసుకుంటారనిన్ని వీరు రేపు పొద్దున్న కలకత్తా వెళతారనిన్నీ తెలిసింది.

బొంబాయి కొత్తగవర్నరు

బొంబాయి, మార్చి 22:—

బొంబాయి కొత్త గవర్నరు సై. హోసర్ జాను కాలువిల్లీగారు విమానంమీద యీవాళ మధ్యాహ్నం బొంబాయివచ్చారు విమానశాలవద్ద వుద్యోగులు వీరికి మర్యాద చూపించారు. ఫిరంగులు మోగాయి.

చైనాసేనలపై

విషవాయుప్రయోగం

హాంకో - కాంటను రైలుమార్గంవద్ద యుద్ధం

చుంకింగు, మార్చి 21:—

చైనాలో జపానువారు విషవాయువును ప్రయోగించుటవల్ల రమారమి వందమంది చైనా సోల్జర్లు వ్యాధిబాధితులైయున్నారు. మిటూఫీజువద్ద చైనాసేనలు తీవ్రంగా నలుచైపుల నుట్టడించుటవల్ల జపానువారుగత్యంతరంలేక విషవాయువులు గల ఫిరంగి గుండ్లు సుక్కాల్చిరి. మార్చి 11 తేదీ ఉదయమున్ను మార్చి 13 తేదీ సాయంకాలమున్ను జపానువారు కాల్చిన విషవాయు ఫిరంగిగుండ్లు ప్రేలుటవల్లను ఆ విషవాయువుకు ప్రీల్చుటవల్లను చైనా సోల్జరులకు కొందరికి వాంతి అగుచున్నట్లుగా నొప్పులున్నూ, కొంపుక ఎండిపోవుటయున్నూ సంభవించి బాధపడుచున్నారు.

హాంకో కాంటను రైలుమార్గయుద్ధం

హాంకో-కాంటను రైలుమార్గంవద్ద చైనాసేనలు ఇటీవల విజృంభించి, హూనాను పరగణా ఉత్తరభాగములో యాన్యాంషి సమీపములో టిన్షీపావోవద్ద జపానుసేవల తాలూకు బారకీములను ధ్వంసం చేసెను.

జపానునావల రవాణా నిరోధము

జపానులో నాగసాకి నుండి చైనాలోని పాంగైకు పోవునటి జపాను రవాణా నావలు అనేకము ఇటీవల మిత్రమండలి జలాంతర్గాములచే ముంచబడుటవల్లను చెడగొట్టబడుటవల్లను ఆ రెండు రేవులకు మధ్య జపాను నౌకా రవాణారీ నిరోధింపబడింది. నాగసాకి మూరు కోబ్ మారు, యోకహామా మారు అను జపానునావలు ధ్వంసం చేయబడెను. అందువల్ల పాంగై-నాంకింగు రైలు మార్గం మీదుగా టీన్సిన-పూఖో రైలు మార్గం మీదుగా పీకింగు-లోలింగు రైలు మార్గం మీదుగా సరకులు రవాణాలు సాగిస్తూ అచటినుండి జపానుకు సముద్రం మీదుగా పోవుచున్నారు.

బర్మా - చైనా

సరిహద్దు పోరాటం

బొంబాయి, మార్చి 22:—

మార్చి 14 తేదిని జపానుసేనలు 'బర్మా చైనా సరిహద్దులలో చైనాలోని యూనాను పరగణాలోని టెంగుచంగువద్ద ఫిరంగులతో చాలా గంటలసేపు యుద్ధంచేసి చిట్టచివరకు మాఫాంచిపైపుకు పారిపోయిరి. ఆ నాడే లుంగులింగువద్ద చైనాసేనలే జపానువారిపై దాడి జేయలేదు. అచట కూడా జపానుసేనలు వెనకకు పారిపోయెను.

చైనాలోని హూనాపే - హూనాను పరగణాల మధ్య సరిహద్దులో చైనాసేనలు విజృంభించి మరొకమారు హూయాయాంగు సంగ్రహించెను. చాయోఫిక్కుయోవద్ద జపానుసేనలు మార్చి 20 తేదిని నిరోధింపబడెను. ఊచిన్‌హాస్‌వద్ద పోరాట మింకను జరుగుచున్నది.

మాయి నిశాంవద్ద చైనాసేనలు కాల్పొందెను. చైనాసేనలు ముందుకు దండెత్తకుండా చేయుటకై జపానువారు అచటి ఆనకట్టలను తెగగొట్టి గ్రామాలను నీటి వెల్లువల పాలొనర్చిరి. చైనాసేనలు ముందుకు పోవుచునే యున్నవి.

జర్మనీపై విమానదాడి

లండన్, మార్చి 22:—

జర్మనీలోని విలెహాల్మ్స్‌హావెను రేవుపై సోమవారం పట్టపగలు అమెరికను విమానాలు బాంబుచేసెను. 8 బాంబు విమానాలు కన్పించుటలేదు.

ఫ్రాన్సు పశ్చిమభాగంలోని మోక్లెయి మీద బ్రిటిషు విమానాలు బాంబులు వేసెను. రెండు రైలువంతెనలు నాశనం చేయబడెను.

హాలండుపై విమానదాడి

లండను, మార్చి 22:—

మాస్లూయీఅను రేవు రాత్రెర్డాం కు సమీపంగాఉంది. ఇచట జర్మనులు నౌకాశ్రయ మేర్పరచుకొని యున్నారు. దాని మీద బ్రిటిషు విమానాలు సోమవారము సాయంకాలము బాంబులువేసెను. అచట బాంబులు వేయుట కిదియే మొదటిసారి.



నాయకులసభ

ఇప్పుడు ఢిల్లీలోజరగదు

ఢిల్లీ, మార్చి 22:—

ఏప్రిలునెల 3, 4 తేదీలలో స్వతంత్ర నాయకులసభ ఢిల్లీలో జరుగుతుందని యిదివరకు యీ సభ నాయకులు చెల్లడిచేశారు. ఇంతలో సర్ తేజబహదరు సప్రూగారికి జబ్బుచేసింది. అందువల్ల సదరు తేదీలలో ఆ సభ ఢిల్లీలోజరగదు. తరువాత యెప్పుడో అలహాబాదులో జరుగుతుంది, అని తెలిసింది.

రాజప్రతినిధితో సంప్రదింపు

ఢిల్లీ, మార్చి 22:—

ఇటీవల బొంబాయిలో జరిగిన స్వతంత్ర నాయకుల సభవారు రాజప్రతినిధితో స్వతంత్రంగా మాట్లాడడమునకు తమలో కొందరిని నిర్ణయించారు. ఏప్రిలు నెల మొదటి వారంలో వీరు ఢిల్లీలో రాజప్రతినిధితో మాట్లాడుతారని తెలిసింది. ఎవరెవరు రాజప్రతినిధితో మాట్లాడేదిన్నీ నిర్ధారణగా తెలియలేదు. సప్రూగారికి జబ్బుగావున్నందున ఆయన ఢిల్లీరారేరు. సి. రాజగోపాలాచారి కే. యం. మున్షీ, బిర్లా, సర్ అర్దేషీరు దళాలు, పురుషోత్తమదాసు శాస్త్రూర్దాసుగార్లు బహుశా ఢిల్లీ వస్తారని తెలిసింది.

ఎసెంబ్లీ నేషనలిస్టు పార్టి

రాజీనామాలు

న్యూఢిల్లీ, మార్చి 22:—

భారత అసెంబ్లీ నేషనలిస్టు పార్టీ నాయకుడను డా॥ పి. ఎన్. బెనర్జీగారు నిరంకుశముగాను, అక్రమముగాను ప్రవర్తించుటచేత తాము పార్టీతో సంబంధము వదలుకొనుచున్నట్లు సర్దార్ శాంతసింగు, జమ్నాదాసు మెహతా, అనంగమోహన్‌దాస్, పండిత నీలకంఠదాసు, భాయ్ పరమానందగారలాక ప్రకటన గావించుచున్నారు.

మేము రాజీనామానిచ్చుటచేత భారత ఎసెంబ్లీలో నేషనలిస్టు పార్టీ యనునది రూపుమాసినది. సర్దార్ శాంతసింగుగారి నాయకత్వమున మేము ప్రత్యేకపక్షము నొకదాని నేర్పరుచు కొనుచున్నాము' అని సర్దార్ శాంతసింగు ప్రభృతులు తెలుపుచున్నారు.

పార్టీకి కొత్తసభ్యుల ఎన్నిక

నేటి సాయంకాలము జరిగిన నేషనలిస్టు పార్టీ సభలో టి. టి. కృష్ణమాచారిగారు, రామరత్నసుప్తాగారు పార్టీ సభ్యులుగా నెన్నుకొనబడిరని, సదరు పార్టీ నాయకుడగు డా॥ బెనర్జీగారు ప్రకటించుచున్నారు.

త్రివేంద్రంలో ఫిలిప్సుగారి కార్యక్రమం

త్రివేంద్రం, మార్చి 22:—

ఫిలిప్సుగారు నిన్న రాత్రి కన్యాకుమారీ ఆగ్రంలో నిద్రించారు. ఈవాళమధ్యాహ్నం మళ్లా త్రివేంద్రంవచ్చారు. దారిలో నాగరకోయిలులో వీరు రక్షణ సేనవారి ఆసుపత్రిని చూశారు. దీనాను సర్ సి. పి. రామస్వామయ్యరుగారు యిదివరకోసారి ఫిలిప్సుగారితో మాట్లాడారు. వీరు యీవాళ మధ్యాహ్నం ఫిలిప్సుగారితో మళ్లీ రెండుగంటలసేపు మాట్లాడారు. అటు తరువాత ఫిలిప్సుగారు రబ్బరు కార్ఖానాకు వెళ్లారు.

సెర్చిలైటు పత్రికను మళ్లీ ప్రకటిస్తారు

పాట్నా, మార్చి 22:—

కార్యనిర్వాహకులు యీలాగు ప్రకటిస్తున్నారు:—

"పాట్నాలో సెర్చిలైటు దినపత్రికను కొన్నిరోజులదాకా నిలిపివేయవలసిందని వీరోరు దొరతనంవారి మధ్యస్థ ఉత్తరువు చేశారు. ఈ ఉత్తరువును వారిప్పుడు మళ్లీ తీసేశారు. కాబట్టి యీ పత్రిక ఈనెల 25 వ తేదీనుంచి మళ్లీ బయలుదేరుతూవుంటుంది. దీనికి రాజేశ్వరీప్రసాద సింహాగారు ప్రస్తుతం సంపాదకుడుగా వుంటారు".

సికిందరాబాదు, మార్చి 22:—

ఈవాళ సికిందరాబాదులో హోలీ పండుగ పూర్తిగేంపు జరిగింది. గడేకారీలు కొందరు రాష్ట్రవిసిరారు. అందువైని కొట్లాట జరిగింది. పదిమందికి గాయాలుతగిలాయి. వీరిలో ఒక ఆసామికి చాల గొప్ప గాయం తగిలింది. తరువాత త్వరలోనే పోలీసువారున్ను జిల్లామేజస్ట్రేటును అక్కడికివచ్చారు వీరు రాగానే నిమ్మళనీరెత్తినట్లుగా మళ్లీ కొమ్మదికలిగింది. పోలీసువారు గస్తీతిరుగుతున్నారు.

చీనా భారతదేశ సంబంధములు

ఆధ్యాత్మికఆదర్శాల సామ్యం

లండన్ సభలో జనరల్ హూసూంగ్ ప్రకటన

లండన్, మార్చి 22:—

చైనాకు తిరిగి వెళ్లిపోవనున్న సమయమున చైనా మిలిటరీ రాయబారవర్గ నాయకుడగు జనరల్ హూసూంగ్ గారికిని, ఇతర సభ్యులకును 'స్వరాజ్యభవన' సభ్యులు బెంగాల్ ఇండియా రెస్టరాంటులో తేనీటి విందొసంగిరి. భవనము చైనాపతాకాల తోడను, త్రివర్ణపతాకాల తోడను, గాంధి, అజద్, నెహ్రూ, చాంకేషేక్ మున్నగు నాయకుల చిత్రపటముల తోడను అలంకరింపబడియుండెను. సభకు విచ్చేసిన భారతీయులును, ఆంగ్లేయులును సుండి బత్తాలలో చైనాపతాకాలుధరించియుండిరి.

వ్రవంవశాంతి - భారత స్వాతంత్ర్యము

డా॥ గంగూలీగారు రాయబారవర్గము వారిని సభికుల కెరుకపరుచుచు, ఇండియా భారతదేశముల భవిష్యత్తు క్షీరనీరములవలె సమ్మిళితమైయున్నదనియు, ముందు ప్రపంచశాంతి, సుఖము స్వతంత్ర భారతదేశముపై నాధారపడియుండునని యు, తమ పూర్వఘనతకు గర్వపడుచున్న భారతీయులు కాలానుసారముగా, ఇప్పటికంటె మంచి ప్రభుంచయ్యార్థ సేర్పరుచు నుద్దేశ్యముతో త్వరగా ముందుకు జర్గుచున్నారనియు చెప్పెను.

చైనా జపానుయుద్ధము ప్రారంభముకాగానే శ్రీ॥ శ్రీ॥ డా॥ రవీంద్రనాథ ఠాగూరుగారు జనరల్ చాంకేషేక్ గారికి పంపియుండిన సందేశమును గంగూలీగారు చదువగా, జనరల్ హూయాసూంగ్ గారి మనస్సు ఆర్ద్రమయ్యెను. డా॥ ఘోషుపిస్తా గారలు తాగూరు, నెహ్రూగారల వ్యాసములనుండి కొన్ని భాగములు చదివిరి. "ఇకముందు చైనా భారతదేశములు ప్రపంచ వ్యవహారములలో చాల ప్రాముఖ్యము వహింపవలసియుండును. కావున మనము కలిసియుండి, ఒండొరుల నుండి నేర్చుకొనెదము గాక!"అని నెహ్రూగారు వ్రాసియుండిన వాక్యములను చదివినప్పుడు హూసూంగ్ గారు సంతోషముతో తలయూగిరి.

ఆధ్యాత్మికముగా ఒక్కటే

పిమ్మట జెనరల్ హూసూంగ్ గారు మాట్లాడుచు యిట్లు చెప్పిరి:—

భారతదేశమువలె చైనా బలహీనమైనప్పటికి, ఎక్కువగా అభివృద్ధికొందిన దేశము కానప్పటికి, యుద్ధము వచ్చినప్పుడు శత్రువు నెదిర్చి పోరగలిగెను. చైనాప్రజలు శత్రువును ప్రతిఘటింపగలుగుటకు కారణము ప్రజల ఐకమత్యమే. ఆధ్యాత్మికముగా చైనా భారతదేశము లొక్కటే. అనేక శతాబ్దములనుండి రెండుదేశములు సఖ్యభావమున నుండెను. రాకపోకలు సుగమము కాకపోయినను బౌద్ధమత సిద్ధాంతములను తెలిసికొనుటకు మేము మాపండితులను భారతదేశము పంపితిమి. మన రెండు దేశములకు యిప్పటికంటెగూడ దొక్కవ సన్నిహిత సంబంధమేర్పడునని మేమాశించుచున్నాము. భారతసోదరులను కలసికొను అవకాశము కలిగినందుకెంతయు సంతసించుచున్నాను

శంకరప్రసాద్ మైత్రాగారు

స్వరాజ్య భవనపక్షమున శంకరప్రసాద్ మైత్రాగారిట్లు చెప్పిరి:—

"రెండు వేలేండ్లనుండియు మేమును చైనావారును సంపూర్ణమగు సఖ్యభావమున నుంటిమి. ఈ కాలములో రెండువేళములకు ఒక్కయుద్ధమైనను తటస్థించియుండలేదు. సుహృద్భావమునైనే మనమిత్రత్వ మాధారపడియున్నది. చైనావారి అప్రతిమాన ధైర్యసాహసములను, త్యాగనిరతియు అనేకకష్టముల నందుచున్న మానవకోటి హృదయాలలో ఆశ, విశ్వాసము రేకెత్తజేసినవి. చైనా భారతదేశముల మిత్రత్వముచిరకాలము వర్ధిల్లుగాక!"

చైనా అధికారులు యిచ్చటి భారతీయులను కలసికొనుట కిదియే మొదటిసారి.

చర్చిలు ఉపన్యాసానికి

హల్లు ఆమోదం

వాషింగటను, మార్చి 22:—

చర్చిలుగారి ప్రసంగంలో ప్రస్తావింపబడిన యుద్ధానంతరసమస్యలను ఆమోదించుచున్నామని కార్డెలుహల్లుగారు నేడు చెప్పిరి. ఈ విషయములలో ప్రభుత్వాధికార పూర్వకప్రకటనలు చేయుటకు సమయం యుద్ధానంతరం వచ్చునని హల్లుగారనిరి.

దండయాత్రకు

జపాను సన్నాహాలు

ఆస్ట్రేలియామంత్రి హెచ్చరిక

సిడ్నే, మార్చి 22:—

ఆస్ట్రేలియాలో యుద్ధావసరములకై స్వాతంత్ర్యబుద్ధిమును ప్రజలు యివ్వవలెనని కోరుచు ఆ సందర్భములో ఆస్ట్రేలియా సైనిక శాఖామంత్రియగు పోర్డు గారిట్లు చెప్పారు.

సాలమను దీవులలోను న్యూగినీ దీవిలోను, బిస్మార్కు సముద్రములోను జపానువారికి కలిగిన అపజయములవల్లను, అచట మిత్రమండలికి విజయములవల్లను ఆస్ట్రేలియాపై దండెత్తవలెననే పట్టుదల జపానుకు మరింతఎక్కువైనది. నేడోరేపో జపాను న్యాయమును చెప్పుచున్నసమయంలో నే జపానువారు ఆక్రమించియుండినస్థలంకలలో జపానుసేనలు అపారంగాదండుపబడుచున్నవి. వారి సన్నాహములన్నియు పూర్తియైన పిమ్మట, జపానువారు ఆస్ట్రేలియాపై అతి భీకరమైన దండయాత్ర సాగిస్తారు. పసిఫిక్కు మహాసముద్ర ప్రాంతములలో ఇది వరకు జరిగియుండ నంతటి భీకరదండయాత్ర ఆస్ట్రేలియాపై సాగింపబడును.

దక్షిణాఫ్రికా

భారతీయులసమస్య

దర్బాను, మార్చి 22:—

దక్షిణాఫ్రికా భారతీయులకు సంబంధించిన సమస్యల నన్నింటిని గూర్చి విచారణ చేయుటకై దక్షిణాఫ్రికా ప్రభుత్వ మొక విచారణ సంఘమును నియమించవలెననికోరుటకు దక్షిణాఫ్రికాలోని సెటాలు ఇండియను కాంగ్రెసు కార్యవర్గమువారు నిశ్చయించిరి. ఈ కోరికను ఇండియాగవర్నమెంటుకు సిఫార్సుచేస్తూ ఇండియాగవర్నమెంటు వారుకూడా బలపరచవలెనని కోరుతూ దక్షిణాఫ్రికా హైకమీషనరు ఇండియాగవర్నమెంటుకు వ్రాయవలెనని హైకమీషనరును కోరుటకు నిశ్చయించెను.

ప్రస్తుతం బ్రూకుకమిటీవారు ఇచటి భారతీయసమస్యను సమగ్రంగా చర్చించుటలేదు.

హల్ ఈడెను సంభాషణలు

వాషింగటను, మార్చి 22:—

కార్డెలు హల్లుగారును యీడెనుగారును సోమవారంనాడు కలిసికొని సంభాషించినప్పుడు విలియం స్టార్లింగుగారు హాజరైయుండిరి. విలియంస్టార్లింగుగారు యిదివరలో రష్యాయందు బ్రిటిషు రాయబారి కార్యాలయంలో పనిచేసినవారు యీ సంభాషణ సమయంలో హాజరైయుండుటనుబట్టి చూడగా, ఇంగ్లాండు-అమెరికా-రష్యా వ్యవహార సంబంధములను గూర్చి వారు చర్చించి యుండిరని యూహింపబడుచున్నది.

అమెరికాలో యీడెను పర్యటనం

న్యూయార్కు, మార్చి 22:—

ఆదివారంరాత్రి న్యూయార్కు నగరంలో యీడెనుగారున్ను హాలిఫాక్సు ప్రభువున్ను సుఖంగా విశ్రాంతిగొని వాషింగటను నగరానికివెళ్లిరి. విమానాశ్రయాలను లోనికివిని సందర్శించిరి.

నేపిల్సుపై విమానదాడి

కైరో, మార్చి 22:—

మార్చి 20 తేదీ రాత్రి ఇటలీలో నేపిల్సు మీద అమెరికవిమానాలు బాంబులువేసెను అచటి రైలుమార్గము, రేవు ధ్వంసం చేయబడెను. రేవులో ఒకజావ తగులబడెను. అమెరికను విమానాలు భద్రంగా తిరిగివచ్చెను.

పోపు అస్వస్థత

రోము, మార్చి 22:—

పోపుకు అస్వస్థతగానున్నది భయకారణంలేదని డాక్టరులు చెప్పుచున్నారు.

యుద్ధానంతర సమస్యా సభలు

వాషింగటను, మార్చి 22:—

యుద్ధానంతరం ఆహారపదార్థాలు ఏయే దేశాలకు ఏరీతిగా సరఫరా కావలెనను విషయమై చర్చించుటకు ఏప్రిలు 27 వ తేదీని అమెరికాలో మిత్రరాజ్యాల ప్రతినిధిసభ జరుగును.

స్వయంనిర్ణయాధికారం

ముస్లిముల జన్మహక్కు

పాకిస్థాన్ దినోత్సవము—జిన్నాగారి సందేశము

న్యూఢిల్లీ, మార్చి 22:—

పాకిస్థాను దినోత్సవముల సందర్భమున ఎమ్. ఏ జిన్నాగారు మహమ్మదీయులకు ఈ క్రింది సందేశమునిచ్చుచున్నారు:—

మార్చి 23 తేదీ భారత మహమ్మదీయులకు చాల ముఖ్యమైనది. మహమ్మదీయుల గమ్యస్థానమును నిర్వచించుచు మూడేండ్ల క్రిందట మనము ఈరోజున తీర్మానము గావించియుంటిమి. అలాగే తరువాత పాకిస్థానుస్కీమని ప్రసిద్ధిగాంచినది.

ఈ మూడు సంవత్సరములలో మహమ్మదీయజాతి గాంచిన అభివృద్ధి గమనింపదగిన విషయము. ఒక్క అశయమునకు ఒక్క సిద్ధాంతమునకు ఈ మూడు సంవత్సరములలో మహమ్మదీయులు కలిసి పనిచేసినట్లు మరెప్పుడు చేసియుండలేదు. మూడు సంవత్సరముల క్రిందపాకిస్థాను ఒక తీర్మానముగా మాత్రముండెను. ఇప్పుడు దానిపై మహమ్మదీయులకు అచంచల విశ్వాసము కలిగినది. ఈ సిద్ధాంతము తమ చావు బ్రదుకులకు సంబంధించినదని మహమ్మదీయులు తలచుచున్నారు. మన ఉద్యమము న్యాయసమ్మతమనుట చేతను, మనకోర్కెలు సరసమైనవనుట చేతను, స్వయంనిర్ణయాధికారము మన జన్మహక్కనుటచేతను ఈ విషయములో మనందరికి ఐకమత్యము కలిగినది. భారతరాజకీయ సమస్య పరిష్కారమగుటకు లాహోరు తీర్మాన మొక్కటే సాధనమని మనము ప్రకటించియుంటిమి. భారతదేశము నకు శాంతిసౌక్యములను కలుగజేయుటకిది యొక్కటే మార్గము.

మహమ్మదీయులందరికి ఏకాభిప్రాయము కలిగించితిమి. ఇకముందు మహమ్మదీయుల రాజకీయ, ఆర్థిక, సాంఘిక, నైతిక విద్యా విషయకాభివృద్ధికై మనము పూనుకొనెదము గాక! మన సంస్థను బలపరుచుకొనెదము గాక! విద్యాధికులు, ముఖ్యముగా విద్యార్థులు యిందుకు తోడ్పడవలెను.

రాజకీయఖైదీల విడుదల

పెషావరు, మార్చి 22:—

రాజకీయఖైదీలైన అబ్దుల్ కరీంఖాను గారినిన్ని ఖాన్ జాదీగారినిన్నీ యీవాళ (22-3-43) పొద్దున్న పెషావరు జయిలు నుంచి వదలిపెట్టారు.

అరెస్టులు

వార్ధాలో యీవాళ భారత గ్రామపరిశ్రమలసంఘం వర్కరులను ముగ్గురినిన్నీ వక అచ్చాఫీసు వేసేజరనున్ను అరెస్టుచేశారు.

ఉత్తరకన్నడం జిల్లాలో సిద్ధపూరులో పోలీసువారు అక్కడవున్న ఖాదీభండారును సోదాచేశారు. వారికేమీ దొరకలేదు. ఆ భండారు మేనేజరును అరెస్టుచేశారు.

ధార్వారులో విజయతుద్రాశాల అనేపేరు గల అచ్చాఫీసుస్వీయజనాని ఎ.హూసాకేరీ గారి యింటిని అచ్చాఫీసును పోలీసువారు సోదాచేశారు. హూసాకేరీగారిని అరెస్టుచేశారు.

ఫెనిపై

విమానదాడి

బర్మా - ఇండియా

సరిహద్దుల పోరాటం

ఢిల్లీ, మార్చి 22:—

బెంగాలు రాష్ట్రములోని ఆగ్నేయ భాగమందున్న ఫెనీ విమానాశ్రయము మీద నిన్న సాయంకాలము కొన్ని జపాను విమానాలు చాలాఎత్తుగఎగురుచు వచ్చి బాంబులు వేసెను. కొలది జన హానియున్నూ, కొంత సొత్తు నష్టమున్నూ కలిగెను.

సరిహద్దువద్ద పోరాటము

బర్మా - ఇండియా సరిహద్దులవద్ద ఆరకానులో డోన్బాయికు మీదను, లాంగుచాం మీదను (మాయూ ద్వీపకల్పమునకు తూర్పువైపున) బ్రిటిషు విమానాలు మార్చి 21 తేదీని బాంబులు వేసెను. రాతేడాంగుకు ఉత్తరంగా ఒక జపాను విమానం నాశనం చేయబడెను. టాంగూపు పడ్డతన్న జపానువారి మందుకొరకుపై బాంబులు వేయబడెను.

తాతాజిల్లాలోని రైలుమార్గం మీద బాంబులు వేయబడెను.

టాంగూ విమానాశ్రయం మీద బాంబులు వేయబడెను.

ఉ. బర్మా పై విమానదాడి

ఉత్తర బర్మాలోని మోగుఆంగు మీదను అమెరికను విమానాలు దాడిచేసి బాంబులు వేసెను. అచట నదిలోనున్న రెండుస్టీమర్లు ముంచబడెను.

ఇండోచైనాపై విమానదాడి

ఫ్రెంచి. ఇండో చైనాలోని లావోకే సమీపంలోఉన్న కొన్ని జపానువారలమీద అమెరికను విమానాలు గత 5 దినముల నుండియు దాడి జరిపెను. అచటిరేవులోని భవనములు కొలీనుధ్వంసము చేయబడెను. అచటి రైలుమార్గం ధ్వంసం చేయబడెను.అమెరికను విమానాలన్నియు భద్రంగా తిరిగివచ్చెను.

న్యూగినీయుద్ధం:

మాంచారీనదీ ప్రాంతం

మిత్రమండలివశం

లండను, మార్చి 23:—

న్యూగినీలో మాంచారీనదీ ప్రాంతమును మిత్రసేనలు ఆక్రమించెను. న్యూగినీలోని పాపువా ఉత్తరకోస్తావద్ద జరిగిన యుద్ధంలో 700 మంది జపాను సైనికులు హతులైరి.101 మంది ఖైదీలుగా పట్టబడిరి. గస్మాటామీద మిత్రవిమానాలు టన్ను తూకంగల బాంబులనువేసెను. సాలమను దీవులలోని ముండా మీదను విల్లామీదను కాహిలీమీదను అమెరికను విమానాలు నిన్న బాంబులు వేసెను

27-3-43 తేదీన

బ్రహ్మాండమగు విడుదల



బెజవాడ	—	రామా టాకీస్
తెనాలి	—	వెంకటేశ్వర టాకీస్
గుంటూరు	—	జూపిటర్ టాకీస్
రాజమండ్రి	—	గజలక్ష్మి టాకీస్

1—4—43 నుంచి

ఏలూరు	—	పాండురంగ టాకీస్
విశాఖపట్నం	—	సెలెక్టు టాకీస్

కాకినాడ మొదలగు యితర ముఖ్యకేంద్రములలో

తెలుగు సంవత్సరపు మొదటి వారములో విడుదల కెదురుచూడుడు!

ఛేమనస్‌ఫిలింసు, స్టారకంబైన్సువారి జాయింట్ ప్రొడక్షన్.

ప్రకటనలు

మేము, క్షీరసముద్రం, రాజమండ్రివారి 'కాశ్మీర్' అను ప్రముఖ జర్దా మందునకు డిస్ట్రిబ్యూటర్లుగ నియమింపబడితిమని తెలుపుటకు సంతసించుచున్నాము.

ఈశ్వర ఫార్మసీ,
పి. బి. 127 మద్రాసు.

పాట్నా స్టేట్ సబ్ జడ్జికోర్టు
సివిల్ సూటు నెం. 105 ఆఫ్ 1942.
వాది:—చునీలాల్ మహాదేవలాల్, పాట్నా సంస్థానంలోని కొటబంజి.
ఎదిరి
ప్రతివాదులు:—వీరవిల్లి చిన్నయ్య, విశాఖపట్టణం పి. ఎస్ విశాఖపట్టణం, మద్రాసు రాజధాని, మరియొకరు.
రూ 1179-3-0 లకు క్లెయిము

వీరవిల్లి చిన్నయ్యగారికి, విశాఖపట్టణం, పి. ఎస్. విశాఖపట్టణం, మద్రాసురాజధాని.

ఇందుమూలముగా తెలియజేయునదేమనగా, కాటబంజి పురస్కర్తయు చునిలాల్ మహాదేవ్‌లాల్, మీ పైన రూ 1179-3-0 లకు దావా వేసినారు. కాబట్టి మీరు స్వయంగానైనా లేక దావాకు సంబంధించిన ప్రశ్నలన్నిటికి జబాబులు చెప్పగల వకీలు ద్వారానైనా లేక ఆ ప్రశ్నలన్నిటికి ప్రత్యుత్తర మివ్వగలవా రెవరైనను సదరు కోర్టులో ది 1943 సం॥ ఏప్రిల్ 16 వ తేదీ ఉదయం గం 10 లకు సదరు క్లెయిము పక్షమున జబాబు చెప్పుటకు హాజరు కావలెను. సదరు తేదీన మీ ప్రతివాదన దృఢపర్చు దస్తావేజు లన్నిటినీ సదరు కోర్టులో దాఖలు చేయవలసినదిగా ఈ తీర్పు చేయబడినది.

ప్రతివాది దేనినైనను తీసుకొనకుండా తప్పించుకొనుచున్నాడు గాన అతనికి తెలియగలందులకై ఈ ప్రకటన యిందు మూలకంగా చేయదమైనది. పైన తెలిపిన తేదీన హాజరు కానిపక్షమున ఈ దావా ప్రతివాది పరోక్షమున విచారింపబడును.

ఈ 1943 సం॥ మార్చి 15-వ తేదీన యీ కోర్టువారి సీలుతో వారే జారీచేయబడినది.

సబ్ జడ్జి,
పాట్నా స్థానం.

ఇబ్లు ఆస్తి కథనము

నెం. 156 తోటకూరివిధి, శ్రీపెరుంబూదూరు (చెంగల్పట్టు జిల్లా) నెలకు రు 25 లు వాడకపు అద్దెగల మేడయిల్లు, వెల సుమారు రూ 6000 లు.

Apply:-Owner, No. 122, Karuppa Gowndon Street, Coimbatore, Or 2/8, Saravana Perumal Mudali Street, Purasawalkam, Madras.

వేలం నోటీసు

అనంతపురంజిల్లా ము॥ కోర్టులో
E. P. 849/42, O. S. 353/31
మదనపల్లి డి॥ ము॥ సబ్ కోర్టు
డిక్రీదార్లు:—మదనపల్లి శ్రీ జంకశేశ్వర స్థిరస్థిరపున శ్రేష్ఠరీ.

జడ్జిమెంటు డెబ్టర్స్:- 1. ప్రొద్దుటూరు యిస్తుంగ్ సాబ్ (పాతి) 2. కడప అబ్దుల్ రశీద్ భావ 3. చేవూరి వెంకట నరసయ్య 4. హుసేన్ సాబ్ 5. ఫకీరప్పగారి సాబ్ అనే బాషా 6. నుజఫర్ బేగం. భర్త లేటు యిస్మయిల్ సాబ్ (1 వ ప్రతివాది) 7. యిబ్రహీం సాబ్ 8. అబ్బాసు 9. అయ్యూబ్ సాబ్ 10. అజీజ్ సాబ్. మైనర్ల నిగేవాను తల్లి 6-వ ప్రతివాది 11. మరుబీ భర్త చెన్నూరు అబ్దుల్ కరీం 12. అమీనాబీ. భర్త కాలిమి జమాలీసాబ్ 13. ఆమీబీ భర్త అతార్ మహబూబ్ ఖాన్ 14. సఫీబీ. మైనర్ నిగేవాను తల్లి 11-వ ప్రతివాది.

4 నుండి 14-వ ప్రతివాదుల స్వాధీనములో వుండు మరియు 1-వ ప్రతివాది స్తావరాస్తి (ఇల్లు) వారి యిష్టంవలె తేబడి వేలం నోటీసు నెంబరు 30-3-43 తేదీకి వాయిదాపేయబడివున్నది ప్రతివాదులకు ఆక్షేపణలు వున్నయెడల సదరు తేదీ (30-3-43) కంటే 11 గంటలకు కోర్టులో తెలుపుకోవలసినదని యిందు మూలముగా తెలియచేయబడినది. అట్లు లేనంతట యాలంచకు ప్రత్యవాయం కలదు.

యం. సి. మల్లిరెడ్డి,
వారంటు అమీన్, అనంతపురం.

FREE
EARN Rs 775 PER MONTH
If you are earnest to earn upto Rs. 775/- per month, please secure the agency of our Real French Gold. Six tolas French Gold, one pair fancy bangles, one pair earring, two finger rings latest fashion, are despatched as sample. FREE. Complete catalogue of ornaments and Agency terms sent free. Write to-day. THE ALLIED TRADERS, P. B. 261, (A.Pt.) LAHORE. C (2-31)

గంటలపంచాంగం

చిత్రభానుసం॥ ఫాల్గున బు॥ తృతీయ
1943 సం॥ మార్చి 24 బుధవారం
బు॥ తృ రా 3-23 చి ఉ 9-52 వర్జ్యం ప 3-26 మి 5-1 కు.
బు॥ చతుర్థి మార్చి 25 గురువారం
గు॥ చ రా 2-11 స్వా ఉ 9-43 వర్జ్యం ప 3-10 మి 4-44 కు.

ఆంధ్రపత్రిక

చిత్రభాను సం॥ ఫాల్గున శు॥ ద్వితీయ
మంగళవారము

ప్రజాప్రతినిధులుంటే—

ఈ దేశమునందింతవరకు కంటె ఎన్నియో రెట్లు చలామణి వ్యాప్తిలో వున్నది; పని దొరకితే చాలు నని సంతోషించుకోట్ల కొలది ప్రజలున్నారు. సేవ్యయోగ్యమగు సారవంతమగు భూమి అనంతంగావున్నది; అయితే, ప్రజలుమాత్రము తినుటకు తగినంత తిండి లేక అల్లాడుచున్నారు. కట్టుటకు చాలినంత గుడ్డ లభింపక చిక్కుపడుచున్నారు. ప్రతిపట్టణములోను "నేమనింగు" పదమే ప్రతిధ్వనించుచున్నది. ఇట్టి వైపరీత్యమును తొలగించుటకు తమ శక్తి నంతను ఉపయోగించి ప్రయత్నించుట ప్రభుత్వముయొక్క కనీస ధర్మము. అయినను 1943—44 సంవత్సరమునకు, మదరాసు ప్రభుత్వము వారిపుడు ప్రకటించిన ఆదాయ వ్యయముల అంచనాలయందు మాత్రము అట్టి ప్రయత్నము లెచటను గనుపింపవు.

గత రెండు వత్సరములలో ప్రభుత్వాదాయము 19 నుండి 21 కోట్లకు హెచ్చినది. ప్రతివత్సరమును వ్యయమును మించిన ఆదాయమే లభించుచున్నది. అయినను, వ్యవసాయాభివృద్ధికొరకు, రాబోవు వత్సరము, గోదావరి డెల్టాయందు 9 వేల యకరముల మెరక భూములకు నీటిపారుదల సౌకర్యముల కల్పించుట దప్ప—ఆహార ధాన్యముల ఉత్పత్తి అధిక మొనర్చుటకు దలపెట్టిన పెద్దపని యొక్కటియును గనుపింపదు. ఆహార ధాన్యముల ఉత్పత్తి—ఉపన్యాసముల వలనను ప్రచారమువలనను పెరుగునదిగాదు. వానికి నీటిపారుదల సౌకర్యము లుండవలెను. అట్టి సౌకర్యములు కల్పించకుండ, ఉత్పత్తి అధికము గావలెనని గోరుటకంటె హాస్యాస్పద ముండదు. వ్యవసాయమును ప్రోత్సహింపవలసిన ఈ సమయమునందే ప్రభుత్వమువారు—కాంగ్రెసు మంత్రివర్గము వారు మంజూరుచేసి యున్న—భూమిశిస్తు తగ్గింపులను గూడ రద్దు చేయుట రైతులకు పెద్ద దెబ్బ అనుటకు సందియము లేదు. ప్రభుత్వమువారి చర్యను సమర్థించుకొనుచు, ధాన్యపు ధరలు హెచ్చిన వనియు అందుచే నీ మినహాంపు లనవసరమనియు దెల్పిరి. కాని, ధరలు హెచ్చినది ఒక్క ధాన్యములకే గాదు. రైతులు కొనవలసిన ఇతర వస్తువుల ధరలింతకంటెను అనేకరెట్లు హెచ్చినవి అందుచే, రైతుల నికరపు ఆర్థికస్థితి—వెనుకటికంటె హీనమైనదే గాని, ఏమాత్రమును అభివృద్ధి చెందలేదు. ధరలు హెచ్చుటవలన పాటకజనులును రైతులును గూడ విక్రయము పన్నురూపమున ఇదివరకే హెచ్చుమొత్తముల చెల్లించుచున్నారు. ఈ రాష్ట్రము నందలి రైతులలో అత్యధికభాగము కడుచిన్న రైతులు. ఒక వైపున చిన్న ఉద్యోగులకు కరవు భత్యములను పెర హెచ్చుమొత్తముల నొసగుచు నిత్యజీవితమునకు గూడ చాలని, వీరి ఆదాయముపై నీ విధముగ నున్నలభారమును హెచ్చించుట కంటె విపరీత ముండదు.

ఇక గుడ్డల ఉత్పత్తి నధికమొనర్చుటకుగాని, మొత్తము మీద పరిశ్రమలను ప్రోత్సహించి, ప్రజల ఆర్థికస్థితి నభివృద్ధి పరచుటకుగాని, ప్రభుత్వమువారు దలపెట్టిన కార్యము ఆయవ్యయ పట్టికయందు మచ్చునకైనను గనుపింపవు. వ్యవసాయము తరువాత నీరాష్ట్రమున, విశేషసంఖ్యాకులకు చేనేత పరిశ్రమయే జీవనాధారముగ నున్నది. విదేశముల నుండి బట్టల దిగుమతి తగ్గిపోవుటచే, యుద్ధకాలమున నీపరిశ్రమ కొంతవరకు "పుంజు" కొనునని చాలమంది తలంచిరి. కాని, సరసమగు ధరలకు నూలు లభింపకపోవుటచే లక్షలకొలది చేనేతపనివారి కుత్సరము నిరాశ్రయులై యామ విబంధనల క్రింద ప్రభుత్వము వారి నుండి భిక్షయనుల నందవలసివచ్చినది. ఇట్టి స్థితిలోనికి ప్రభుత్వమువారు కొత్తపరిశ్రమల నెలకొల్పలేదనిగాని, ప్రజల ఆర్థికస్థితి అభివృద్ధిపరచు మార్గముల నన్వేషింపలేదని గాని, ప్రత్యేకముగ నుడువుట అనవసరము. రాష్ట్రీయార్థికాభివృద్ధికిపుడు లభించిన అవకాశములను అధికారవర్గమువారి విధముగ జారవిడుచుట శోచనీయము. ప్రజాప్రతినిధులే అధికారమునందున్న యెడల నిటుల జరిగెడిదా?

తొండముదిరి ఊసరవిల్లి

'ముస్లిములు ప్రత్యేకజాతి - ఇండియా దేశంగాదు ఖండం—పాకిస్థాన్ కేవల తిర్మానంగాదు ముస్లిం జాతియొక్క చావుబ్రతుకులు నిర్ణయించే స్థిర విశ్వాసం - ముసల్మానుల జన్మస్వత్వం - ముస్లిం జాతికి స్వయంనిర్ణయ సూత్రం - భారత రాజకీయ సమస్యకు పరిష్కారం - ప్రపంచ శాంతి సాధనం...' ముస్లిం లీగు నాయకుడైన జిన్నాగారు పాకిస్థాన దినోత్సవ సందర్భంలో ఇవాళ వెలువరించిన సందేశం సూత్రప్రాయాలైన, మహోద్రిక్తమైన పై వాక్యాలతో వెలిగిపోతూవుంది. పాకిస్థానాన్ని గురించి నేడు జిన్నాగారి నోట వెలువడే మాటలు కేవల రాజ్యాంగవేత్త యొక్క నోటినుండి బయలువెడలిన మాటలుగా లేవు; లోకాన్ని వుద్ధరించవచ్చిన ఏమతాచార్యుడో, ఏ మహాప్రవక్తో పామరులను ప్రబోధించ దినుండి భువి కవతరించినట్టు ధ్వనింపజేస్తున్నవి.

నేటికి సరిగ్గా మూడేండ్ల కిందట లాహోరులో జరిగిన ముస్లిం లీగు మహాసభా వేదికపైన పాకిస్థాన్ తిర్మానం ఆమోదించబడింది. ఈ మూడేండ్ల లోనూ 'పాకిస్థాన్' వాదంతో భారత రాజకీయాలు ప్రతిధ్వనిస్తున్న మాట నిజం. జిన్నాగారి నాయకత్వానికి వెనకటికంటే ఇప్పుడు బలం చేకూరిన మాట కూడా వాస్తవమే. పాకిస్థాన ప్రచారార్థం జిన్నాగారూ, వారి అనుయాయులైన ముస్లిం లీగు నాయకులు అవలంబించిన ప్రచారక పద్ధతులే ఇందుకు కారణమని చెప్పవచ్చు స్వప్రయోజనాన్నీ, మతావేశాన్నీ, జాత్యభిమానాన్నీ, పరమత ద్వేషాన్ని రెచ్చగొట్టినప్పుడు తమ బాగోగులు గాని, దేశశ్రేయం గాని తెలుసుకోలేని జనసామాన్యంపైన ఇలాంటి ప్రచారం మచ్చుమందువలె పనిచేయడంలో ఆశ్చర్యం లేదు. వారు జర్మను ప్రజలను వశపరచుకోటానికి ఇలాంటి ఆయుధాన్నే ప్రయోగించారు. ముస్లింలీగువారవలంబించిన విధానానికీ, నాజీ పద్ధతికీ కొంత పోలిక లేకపోలేదు.

1906 లో మొట్టమొదట ఈ 'సాంఘిక ప్రాతిపధ్యసూత్రం' ప్రభవించింది. 1916 లో లక్నో ఒడంబడికవల్ల ధ్రువపడింది. 1932 లో బ్రిటిషు ప్రభుత్వం కమ్యూనల్ అవార్డును ప్రసాదించింది. 1935 భారత ప్రభుత్వ చట్టంలో అది స్థిరపడింది. ఆదిలో వుద్యోగాలకూ, శాసనసభల్లో ప్రాతినిధ్యానికి మాత్రమే వుద్దేశించబడిన ఈ సాంఘిక సూత్రం నేడు ప్రత్యేక జాతీయతకింద పాకిస్థాన సూత్రంగా పరిణమించింది. తొండముదిరి ఊసరవిల్లి అయింది. ప్రత్యేక మతస్థులు రాజకీయ సమూలుగా యేర్పడే పద్ధతి ఐరోపాలో మధ్యయుగంలోనే అంతరించింది. 20-వ శతాబ్దిలో, 1943-వ సంవత్సరంలో, భారతదేశంలో, పురాతనమైన, ఖిలమైన, సభ్యదేశాల్లో అంతటా నామరూపాలు లేకుండా అంతరించిన, అనాగరికమూ, అనాధునికమైన ఆ పద్ధతి నేడు పునరుద్ధరణ కోరుతున్నది కేవల ముస్లిం దేశాలైన టర్కీ, ఈజిప్టు, ఇరాకు, సిరియా, పర్షియాదేశాలీ సూత్రాన్ని ఏనాడో విడిచిపెట్టినవి. చైనాదేశంలో ముసల్మానులు చైనా విజ్ఞానానికీ, చైనా జాతీయతకు గర్విస్తున్నారు. దేశదేశాలూ, వివిధ జాతులూ ఏకీభవించి, ఏక సమాఖ్యగా ఏర్పడవలెనన్న భావం ప్రపంచం అంతటా పాకిపోతున్నది. ఇలాంటి పరిస్థితుల్లో భారతముస్లిం సోదరులు దేశాన్ని విభజించటానికీ, ప్రజలను చీలదియ్యటానికీ ప్రయత్నించడం కంటె అవివేకం వేరే వుందా? దేశాభివృద్ధినేగాదు, స్వాభివృద్ధిని కాంక్షించినా ముస్లింప్రజలీ ప్రత్యేకవాదానికి దాసులుకారాదు. భారత ముసల్మానుల్లో ఈ సత్యం గ్రహించిన బుద్ధిమంతు లింకా అనేకు లుండటం కొంత తృప్తికరమైన విషయం.

వీలునామా లేని సొత్తల వారసత్వం బిల్లును ఆపండి

బొంబాయి, మార్చి 22:—
రాజప్రతినిధి కార్యసంఘంలో లా మెంబరుగానున్న వారికి భారత హిందూ మహాసభ అధ్యక్షుడు వి. డి. సావర్కరుగారు తంతిద్వారా యీలాగు తెలియజేశారు "కుటుంబ యజమానులు వీలునామాలను వ్రాయకుండా చనిపోయినయెడల వారి ఆస్తిపాస్తుల హక్కుకు సంబంధించిన బిల్లుమీద యీమధ్య భారతశాసనసభలో చర్చ జరిగింది. కాని ఆ సభకు హిందువులు మిక్కిలి కొద్దిమందే వచ్చారు. దేశంలో రాజకీయాలకు సంబంధించిన వాదావివాదాలు చాలా విస్తారంగా వుండడం వల్ల ప్రజలు యీ బిల్లును గురించి తమ వుద్దేశాలను చెప్పనేలేదు. కాబట్టి అసెంబ్లీలో ప్రస్తుతం యీ బిల్లును గురించి చర్చను జరపవద్దండి. దీనిని ప్రస్తుతం ఆపెయ్యండి.

ఆంగ్లో హైందవుల భవిష్యత్తు

ఫ్రాంక్ ఆంథోనీ ప్రకటన

న్యూఢిల్లీ, మార్చి 22:—
క్రొత్తగా నెన్నుకొనబడిన ఆంగ్లో హైందవ సంఘాధ్యక్షుడు ఫ్రాంక్ ఆంథోనీగారు ఢిల్లీశాఖ సభలో నుపన్యసించుచు యిట్లు చెప్పెను:—

ఈ దేశములో మనమందరము యెదుర్కొనవలసిన సమస్య లొక్క టేనని పరసువను ప్రతి ఆంగ్లో హైందవుడు గ్రహింపవలెను. మన అభిప్రాయము లెట్టివైనను, ఆర్థిక, రాజకీయవైజ్ఞానిక విషయములలో మన పరస్పరయోగక్షేమములకు అవినాభావసంబంధము కలదు. ముందు మనము మహాక్లిష్టసమస్యల నెదుర్కొనవలసి యుండును. కాని మన పూర్వచరిత్రను గనునించి, ఐకమత్యముతో పనిచేయుదో ఇదివరకువలె ముందుగూడ మనము దేశమునకు అమూల్యమగు సేవ చేసినవారమగుదుము"

ఉద్యోగుల మార్పులు

మదరాసు, మార్చి 22 —
టి కె సుందరరాజమయ్యరుగారు చిత్తూరు డిప్టీ కలెక్టరుగ నియమింపబడిరి
యస్ మురుగేశముగారు, డెవలపుమెంటుశాఖ సూపర్నెంటు ఆశాఖలో అసిస్టెంటు సెక్రటరీగా నియమింపబడిరి.

ట్యూనీసియా:

రెండు వైపులనుండి సంరంభము

శత్రుసేనలను వేరుచేయ ప్రయత్నము

లండను, మార్చి 22:—
దక్షిణ ట్యూనీసియాలో అపూర్వమైన మహాయుద్ధము ప్రారంభమైనది. మారెత్ కోటలపై తూర్పునుండి యూనత్తు అష్టమ బ్రిటిషుసైన్యమును విజృంభించినది. వాయవ్య దిశనుండి అమెరికన్ లీ కోటలవంకకు త్రోసికొని వచ్చుచున్నారు.

అమెరికనులు వేరొక కార్యభారమును కూడ నెత్తిమీద వేసికొనిరి. వారిసేన జఫ్నా నుండి మూడుపాయలుగా ట్యూనీసియా తూర్పుకోస్తాను చేగుకొనజూచుచున్నది ఈ గీతను పూర్తిగా వారాక్రమించిన, మారెత్ కోటలలోనున్న జర్మను సేనకును, ట్యూనీసియా మధ్యభాగములోను ఉత్తర భాగములోనుగల జర్మను సేనకును సంబంధము లేకుండ అడ్డు కట్టినట్లగును.

యుద్ధ వివరములు

మిత్ర ప్రకటన:—
"సముద్రమునకును మెడిసైనుమండిపడుచు రగా మారెతును పోవురోడుకును మధ్య 6 మైళ్లు పొడుగున మాంట్గామరీగారి అష్టమ బ్రిటిషుసైన్యము మారెత్ కోటలపైకి నడచుచున్నది. దారిలో అప్పుడే కొన్నిస్థలములు పట్టుకొనెను."

అష్టమ బ్రిటిషుసైన్యము

బ్రిటిషు కాల్బలమునకు గొప్ప టాంకు బల సహాయముకలదు. కోటలపంక్తి మట్టుటా కొండలవద్ద కలదు. మట్టుటా కొండలను నైరుతివైపునుండి చుట్టుకొని ముందుకు పోవుటకు బ్రిటిషువారూహించుచున్నారు. వారి విమానదళములు వారికెంతేయు తోడ్పడుచున్నవి. వారి ఫిరంగులమోఘములు.

అమెరికను సైన్యము

వాయవ్యమునుండి మారెత్ దుర్గముల వంకకు జఫ్నానుండి నడచు అమెరికను సేన ఎల్ గెట్టారును ఆక్రమించి పురోగమనము సాగించెను.

జఫ్నానుండి ఈశాన్యముగా మరి రెండు పాయలుగా అమెరికనులు మెక్నాసీకి దగ్గరకు వచ్చుచున్నారు. మెక్నాసీనుండి ట్యూనీసియా తూర్పుకోస్తాకు 40 మైళ్లు దూరము మాత్రమే. మెక్నాసీనుండి మారెత్ దుర్గములకు 80 మైళ్లు దూరము

జఫ్నానుండి ఆగ్నేయముగా ఎల్ గెట్టారునుండి ఇంకను 8 మైళ్లు శత్రువు పారిపోయెను. బాహ్రామను వారి చేతినుండి జారిపోయినది. 1400 మంది శత్రుసైనికులు ఖైదీలుగా చిక్కిరి.

ట్యూనీసియా మధ్యభాగము

ట్యూనీసియా మధ్యభాగమున బురదనేలయందు మిత్రమండలి టాంకులు నడచుటకను కూలముగా నున్నది.

ఉత్తర ట్యూనీసియా

ట్యూనీసియా ఉత్తరభాగమున ఆండర్సనుగారి నాయకత్వమున ప్రథమ బ్రిటిషు సైన్యముకలదు. అది కొంతకాలము కడచిన తర్వాతగాని యుద్ధములో పాల్గొనదు. ట్యూనీసియా యుద్ధముయొక్క తరువాతి ఘట్టములో దాని ప్రతాపము వ్యక్తము కాగలదు.

జెబెల్ అబాయిదుకు వాయవ్యమున నెఫ్నా రైలుమార్గమును వశపరచుకొనుటకై శత్రువు ప్రారంభించిన యుద్ధము కొనసాగుచున్నది.

డురోవో సోవియటు స్వాధీనము

స్మాలెన్స్కుకు రెండువైపుల సోవియటుసేనలు

మాస్కో, మార్చి 22:—
వ్యాస్మాగుండి స్మాలెన్స్కుకు వచ్చు రైలుమార్గమున స్మాలెన్స్కుకు 50 మైళ్ల దూరమునగల డురోవో రైల్వేజంక్షను తమ స్వాధీనమైనట్లు రష్యనులు నేడు ప్రకటించిరి. డురోవో-నిట్టింకా బ్రాంచి రైలు మార్గము వారివశమగుచున్నది.

స్మాలెన్స్కుకు ఈశాన్యమున 50 మైళ్ల దూరమునగల బాటరిసోను ఇదివరకే వారు పట్టుకొనిరి.

స్మాలెన్స్క్ రంగమున ఈరీతిగా సంకడగా యూక్రేనురంగమున బియల్గొరాడు వద్దను ఖార్కోవుకు ఆగ్నేయమున చుసుయేవు వద్దను యుద్ధతీవ్రత తగ్గలేదు. క్రొత్త శత్రుసేనలు విమానదళములు వచ్చుచున్నవి. కాని, రష్యనులును క్రొత్తసేనలను తెచ్చుకొని స్థిరపడి తిరుగుదాడులు సలుపుటవల్ల ఇచ్చట మార్షల్ టిమోషెంకోగారి శత్రుసేనకు విశేషమగు నష్టముకలిగెను. పోరాటమే ప్రధానముగా విజృంభించిన వాతావరణము ఈ నష్టము వల్ల ఇప్పుడు కొంచెము మందు పెక్కలు చూచుకొనవలసి వచ్చుచున్నది.

రాయిటరు ప్రత్యేకవిలేఖరి వృత్తాంతములో ఈ క్రింది యుద్ధవివరములు కలవు:-

"స్మాలెన్స్క్ రంగమున స్మాలెన్స్కుకు వచ్చు సోవియటుసేనకు భూమి పురోగమనాను కనుకూలముగాలేదు. అది కాక జర్మను లిచ్చట 18 నెలలనుండి బలమైన రక్షణలను నిర్మించుకొనిరి. కనుక రష్యనులు ఒక్కమారుగాకాక క్రమక్రమముగానే ముందుకు పోవలసియుండును.

యూక్రేను రంగం

యూక్రేను లో యుద్ధస్థలముగానున్న బియల్గొరాడు ప్రవేశము డెనెట్జునది ఉత్తర భాగపు ఒడ్డునవున్నది. ఖార్కోవుకు ఆగ్నేయమున చుసుయేవు డానెట్జనదిమధ్యభాగపు ఒడ్డుకు సమీపమునున్నది. బియల్గొరాడును పట్టుకొని ముందుకువచ్చు శత్రుసేనతో రష్యనులు చాలాపట్టుదలతో పోరుచున్నారు. అక్కడికున్నను గూడచుసుయేవు వద్దనే స్థితిగతులు బాగా ముదిరినవి. క్రొత్తగా ఆహారపదార్థములు సేనలు సప్లయిలు పుష్కలముగా శత్రువుకు వచ్చి చేరినవికాని రష్యనులు తాము వెనుకకు తగ్గనుండ శత్రువును ముందుకు రనీయకుండ స్థయిర్యముతో నిలువబడిరి ఒక నీటిపట్టును దాటుట శత్రుప్రయత్నము. కాని ఎన్నిమార్లుప్రయత్నించినను కృతకృత్యులు కాలేదు.

బియల్గొరాడు చుట్టుప్రక్కలను గొప్ప శత్రుటాంకు దళములకు రష్యనుసైనిక పంక్తులలో జొరబడుటకు చేతకాక పోయెను.

మాస్కోరంగం-జర్మను రక్షణలు భేదింపబడినవి

మాస్కోరంగ ఉత్తరభాగమున మాస్కోకు నూటిగా పడమరగా నున్న తమ ప్రధాన రక్షణశ్రేణులు భేదింపబడినట్లు జర్మను రేడియో ఒప్పుకొనినది. ఇది రష్యనులకు చాలా ముఖ్యమైన విజయమనటలో సందేహములేదు. నీపరునదీతీరమునుండి శత్రువు తరిమి వేయబడెను.

మాస్కోరంగ దక్షిణభాగమున బ్రియాన్స్కుకు 35 మైళ్ల ఈశాన్యమున జిజిద్రా కుత్తరమున జర్మనులు గానించిన తిరుగుదాడు లన్నియు మట్లింపబడినవి. మొదటి రెండు రోజులలో 2 వేల మంది శత్రుసైనికులు మృతిపొందిరి.

వేసగి యుద్ధమునకు సన్నాహములు

ఇప్పుడు దక్షిణ రష్యాలో యూక్రేనులో జరుగుచున్న యుద్ధము వేసవికాలమున రష్యాలో మహాయుద్ధమునకు ఉపోద్ఘాతము. వేసవి మొదలులోపుగా పిలైనంత ముందుకు వచ్చి మంచి స్థావరముల నాక్రమించుట జర్మను సంకల్పము.

యూర్పైనవాకు అపాయము

స్మాలెన్స్కుకు 25 మైళ్ల తూర్పున యూర్పైనవోను సోవియటుసేన సమీపించుచున్నది."

పరీక్షలు తగ్గింపవలెను

న్యూఢిల్లీ, మార్చి 22:—
కాలాతీతం ఖర్చుతగ్గించుటకు గాను, పాఠ్యమైనంతవరకు పరీక్షలు తగ్గింపవలెననియు, యుద్ధసమయములో పాఠ్య గ్రంథములకు కూర్పురాదనియు, ఉత్తీర్ణులైన విద్యార్థులు చదివిన పుస్తకములనుకొని మరల క్రొత్త విద్యార్థుల కివ్వవలెననియు, పాఠ్య గ్రంథములను ప్రచురింపవలసిన అవసరము లేకుండ పెక్సుబుక్ కమిటీవారు తాము సిఫారసుచేయు గ్రంథము లసంఖ్యతగ్గింపవలెననియు, సెంట్రల్ బోర్డు ఆఫ్ ఎడ్యుకేషన్ వారు రాష్ట్రీయ ప్రభుత్వములకు, విశ్వవిద్యాలయములు మున్నగు విద్యాసంస్థలకు సలహానిచ్చినని తెలియుచున్నది

స్థానిక వార్తలు

రైతులకు వడ్డీలేకుండ ఋణాలు

మదరాసు, మార్చి 22:—
ఆహారధాన్యములసాగును ప్రోత్సహించుటకు ఏర్పరుచుకొన్న కార్యక్రమము ననుసరించి మదరాసు ప్రభుత్వంవారు 1943-44 లో రైతులకు ఎరువులకును వితనములకును ఇచ్చుఋణములపై వడ్డీ వసూలుచేయకుండుటకు నిర్ణయించుకొనిరి. ఈ ఋణములను వస్తురూపమున యిచ్చి, నగదురూపమున వసూలుచేయవచ్చును. సహకారసంఘముల ద్వారా యొసగబడు ఋణములుగూడ యిదే విధముగ వస్తురూపమున నొసగి వస్తురూపమున వసూలు చేయవచ్చునని నిర్ణయింపబడెను.

జైనరలు హాస్పిటలులో షుక్లా గారు

మధ్యరాష్ట్రాలలో వైద్యక ప్రధానముంతిగా పనిచేసిన పండిత రవిశంకర షుక్లాగారు జయిలులో డిటెన్యూగా వుంచబడిరి. వీరికి జబ్బు చేసినందున కిందటివారం చివరరోజుల్లో వీరిని మదరాసు తీసికొనివచ్చారు. వీరిని మదరాసులో జనరలుహాస్పిటలులో వుంచి చికిత్సచేస్తున్నారు. ముక్కు సంబంధమైన జబ్బుతో వీరు బాధపడుతున్నారని తెలిసింది.

కాగితం విక్రయం

కాగితం పత్రికలందరు తమవద్దనున్న సరకు నిలవ లెక్కలు జిల్లా కలక్టరులకు దాఖలు చేయాలని 26/2 తేదీన ప్రభుత్వం వారు ఉత్తరువు చేయుండిరి. 31-3-43 తో అంతమయ్యేపక్షం యొక్క లెక్కలు ఏప్రిలు 1 వ తేదీన చూపవలసి యుండునని ప్రభుత్వంవారు యిపుడు తెలుపుచున్నారు.

తిరువళిక్కేణిలో హోటలు నుజనూగ్రీనివాసయ్యరు జనవరి 16 వ తేదీన చిల్లర ఎక్కువ దాచియుంచినందుకు అరెస్టుచేయబడి కేసుచేయబడినవారు నేడు మేజిస్ట్రేటుచే విడుదలచేయబడిరి. ఈతను తనకంటే చిల్లర అవసరమో అంతే ఉంచుకున్నాడు గాని దాచుకోలేదని వాదించెను.

గణపవరమునకు న్యూస్ వెండరు కావాలి

గణపవరము మరియు పరిసర గ్రామాలలో వార్తపత్రికలను వారి స్వంత బాధ్యతపై విక్రయించుటకు న్యూస్ వెండరు కావాలి. పత్రికా వ్యాపారంలో అనుభవముంటే కనీసం రూ 100/- ధరావతు చెల్లించగలవారికే ప్రాధాన్యతలు పంపగోరెదము.

మేనేజరు, ఆంధ్రపత్రిక.

స్మారకార్థము

చిత్తూరుజిల్లా పలమనేరుతాలూకా పుత్తికొండ గ్రామనివాసులగు శ్రీ పాపుశారు పి. మర్రప్పగారు 20-3-43 తేదీ తమ స్వగృహమునందు 76 వ ఏట తమ కొప్పటుంబమును దుఃఖమునందు విడిచి శివసాన్నిధ్యం చేరినారని తెలియచేయుటకు చింతిల్లుచున్నాము. వీరు లింగాయతులకులమునందు జన్మించి అనేకమందికి సహాయ్యంచేయుచుండినదే గాక పలమనేరునందు దివ్యమైన భవనము కట్టించి వితరిగా అన్నదానంచేయుచుండినవారు. ఈ కష్టకాలములో సుమారు 10 రోజులు క్రిందట తమ ధాన్యమును వీదలకు తక్కువధరను విక్రయించి పరోపకారం చేసిన ధర్మపరులు వీరు కాలంచేసిరని తెలియచేయుటకు చింతిల్లుచున్నాము.

ధనలక్ష్మి కంపెనీ, పలమనేరు.

టెండరు నోటీసు

మద్రాసు కార్పొరేషను

ఈ దిగువ వివరించిన వస్తువులకు 1943-44 సం॥మునకు సరఫరా చేయుటకు, మద్రాసు కార్పొరేషను కమీషనరుగారిచే, రిప్పన్ బిల్డింగులలోని తమ ఆఫీసునందు, 1943 సం॥ మార్చి 31 తేదీ మధ్యాహ్నం 3 గం॥లవరకు సీల్డుకవర్లలో టెండర్లు తీసుకొనబడును.

(1) రాయపురంలోని కార్పొరేషను వీధిగృహములకు అవసరపడు పదార్థములు.

(2) కార్పొరేషను పబ్లిక్ పార్కులకు ఎద్దులను మేపుటకు సుర్రమైన ఎండుగడ్డి (ఎ) 30-9-43 వరకు (బి) 31-3-44 వరకు సరఫరా చేయుటకు.

ఒక వెలకు కావలసిన పరిమాణ దాదాపు 4,20,000 పౌనులు

టెండరు ఫారంలు మద్రాసు కార్పొరేషను హెల్త్ ఆఫీసరుగారివద్ద ఫారం 1 కి రూ 1/- చెల్లించి తీసుకొనవచ్చును ఒకటి అంటుటకు రూ 200/- లున్నూ రెండవ టెండరుకు టెండరు ఫారము నిరూపించిన డిపాజిట్టు మిత్తమును, కార్పొరేషను ఖజానాలో డిపాజిట్టుచేసి, సదరు రసీదును ప్రతి టెండరుతోను జతపరచి పంపవలెను,

మద్రాసు కార్పొరేషను
22-3-1943 } ఒ. పుల్లారెడ్డి, కమీషనరు

ఆకర్షణీయమైనది
ఖచ్చితమైనది
దీర్ఘకాలం మన్నినట్టి
"కినజిల్"



గోడ ఘడియారాలు
8 రోజులు "కీ"
నల్లనినయిలు, తెల్లని ఎంబోజుచేసిన
క్రోమియం అంకెలు
క్రోమియం రిమ్ములగలది
రేడియమాద గంటలు, అరగంటలు
కొట్టును.
వెల రూ. 150/-
10 సంవత్సరములు గ్యారంటీ.
దొరకు స్థలము:
జులాల్ అండ్ సన్సు,
40 (ఎ), రతన్ బజారు, మద్రాసు.
శాఖలు: అలీగోడ్డు, హైద్రాబాదు (దక్కన్)
మౌంటుగోడ్డు, మద్రాసు

FREE!
ART PHOTO ALBUM
French Art Photos of beautiful young girls in charming poses are sent against -/5/- postage stamps with album free. Limited albums left. Order now lest you be disappointed. 6 (2-79)
C. OMAR & CO. P.B. 149 LAHORE.



హిందూ దేశములోని
బలహీన జనులకు
ఒక సుప్రసిద్ధ డాక్టరు
సలహా

ఇండియాలోని జనులు ఇతర దేశీయుల కంటె, బలహీనత, ధాతుపుష్టి లోపించుట మొదలగు వ్యాధులచే మిగుల బాధపడుచున్నారు. వ్యాపారులు తమ ప్రకటనలచే జనులను ఆకర్షించి తమ మందులచే వారి ఆరోగ్యమును పోగొట్టెదరు. ఇటువంటి ప్రకటనలను మాని, మీ ఆరోగ్యమును ధనమును పోగొట్టకొనకుడు. హిందువులయొక్క బలహీనత మొదలగు వ్యాధులనుపోగొట్టి, ధాతుపుష్టి కలిగించుటకు, ఆయుర్వేద యునాని వైద్యనిపుణులు ఒక అమూల్యమైనమందును కనిపెట్టిరి.

ఈ మందును ఉపయోగించుటవలన వేలకొలది మృతి కోలుపోయిన యౌవనమును మరల పొంది సుఖజీవనము గడుపుచున్నారు. ఇదివరకు డాంబిక ప్రకటనలమూలముగ ధనము ఆరోగ్యము పోగొట్టుకొన్నవారు యిప్పుడైనను ఆరోగ్యమును సంపాదించి సుఖజీవనము చేయుడు.

పెద్దదినములలో మరల ఆరోగ్యమును పొందుట ఎట్లు?

పెద్దదినములలో యౌవనవీర్యశక్తులను పొందుట ఒక వింతయైన విషయము. అయితే యీకాలములో కొన్ని ఆహారనిబంధనలు అనుసరించవలయును. ఈ విధమైన చికిత్సను పొందువారు నిబంధనలను తప్పక అనుసరించవలయును.

పై చికిత్సను ఆరంభించిన నాల్గవదినమునుండి మీలో క్రొత్త బలము గలిగినట్లు తెలియును. పదవదినము పరిపూర్ణారోగ్యమును బలమును పొందినట్లు తెలియును.

ఈ చికిత్సకు రెండుమందులు ఉపయోగించవలయును. ఒకటి సేవించుటకు మరొకటి పైపూతకు. యీ రెండు మందుల పేరు "రేజూవిన్".

ఈ మందును మొట్టమొదట సేవించిన వెంటనే మీలో క్రొత్తశక్తి గలుగును. పైకి మందును పూసినవెంటనే యింద్రియమునకు వీర్యశక్తి బలము చేకూరును.

పై మందులకు యిరవై అనేకవిధములైన గొప్పగుణములు గలవు. ఆరోగ్యవంతులు దీని ఉపయోగించినయెడల పూర్ణయౌవనమును బడయగలరు. ఈ "రేజూవిన్" ఒకవారములో పూర్ణబలమును యివ్వనియెడల, ఖరీదువాపసు ఇచ్చెదము" అని గ్యారంటీ యిచ్చెదము.

పేదలకొరకు మందువెల రూ. 5/- అపాలచార్జి రు 0-8-0 ప్రత్యేకం.

మరా:—ఆహారనియమములు సరిగా అనుసరించువారికి మాత్రమే పై మందు పంపబడును. ఉత్తరములు ఇంగ్లీషులో వ్రాయవలయును.

Address: 4 (2-79)
The Manager,
AKSIRI DWAKHANA (A.P.M) KALANMAHAL, P.B.41, DELHI.

హార్లిక్సు యిచ్చువరకు ఆహారము భుజింపలేక పోయెను

104 డిగ్రీల జ్వరమన్న ప్రమాదము. ఉష్ణముచే దేహము మండుచున్నప్పుడు ఏ ఆహారము తీసుకొనక పోవుటచే అలసిన స్నాయువులకు తనశక్తి నివ్వకపోవడము ప్రమాదకరము.

డాక్టర్లు ఆహారపు సంశయమును తీర్చినారు. హార్లిక్సు తగు ఆహారమని ఋజువు చేయబడినది. ఇతరాహారములన్న అసహ్యము. హార్లిక్సు దుర్బలమైన కడుపుకు మేని గలుగజేయుటకు సులభముగా జీర్ణమై సకలావయవములకు తనశక్తిని ఇచ్చును. తేర్పడకాలమునందు ఇతర రోగాలు రాకుండ కాపాడును. జ్వరముచే బాధపడి ఇప్పుడు దేహదారుఢ్యముతో నున్నవారందరు హార్లిక్సు అభినందించుచున్నారు. అన్నిత్రలలో హార్లిక్సు ఇచ్చు ఏర్పాటుచేసినారు.

కోల్పోయిన శక్తి చైతన్యములమచేకూర్చును



శాంతిఅనోక
శాంతికుటీరం, ఉనుకు పో॥ గోలి జిల్లా.
ఈ కే పంపండి:
శ్రీ కృష్ణా బ్రదర్స్ స్టోర్స్, లిమిటెడ్.

మెన్‌స్టో ఎంతకాలమునుండి బహుశాఖండివిడవక, దక్కనివారు రు 2. లిల్లీ-మనుతాయారమైన మెన్‌స్టోనిగ్రామము. కూ॥ Dr.C. Bhattacharjee H.M.D. 40 యేండ్ల అనుభవము
264, Dasaswamedh Rd., Benares City.

కృష్ణాజిల్లాబోర్డువారి రిట్రెంచిమెంటు

లోకలాఫండు ఉద్యోగులసభ తీర్మానము

బందరు, మార్చి 21:—కృష్ణాజిల్లాబోర్డు యొక్క 1943-44 సంవత్సరపు బడ్జెటు అంచనాల ఫలితముగా బోర్డు స్పెషల్ ఆఫీసరు గారు నిర్ణయించిన రిట్రెంచిమెంటుల సందర్భమున, బోర్డు ఉద్యోగస్థులు (ఉపాధ్యాయులు సహా) నిన్న సాయంకాలము బందరులోని లోకల్‌ఫండు క్లబ్బులో సభచేసిరి. బోర్డు కార్యదర్శి గారైన శ్రీ దివి సత్యనారాయణగారు అధ్యక్షతవహించిరి. బోర్డువారి రిట్రెంచిమెంటు ప్రతిపాదనలపై చర్చచర్చ జరిగిన తర్వాత ఈ దిగువ తీర్మానములు ఏకగ్రీవముగా ఆమోదించబడెను.

తీర్మానములు

(1) రిట్రెంచిమెంటు లేకుండచేయుటకు బడ్జెటులోని నష్టమును పూడ్చుటకు జనరల్ బడ్జెటుక్రింద ప్రస్తుతము యున్న సెస్సు 0-1-6 నుండి 0-1-8 లకును ప్రాథమిక విద్యా పన్నును 0-0-4½ నుండి 0-0-6½ లకు వృద్ధిచేయమని ప్రభుత్వమును కోరుటకును, (2) గుడివాడలోని బోర్డు హైస్కూలును ఆవూరి మునిసిపాలిటీవారికి బదాంసుఫరు చేయవలెనియు, మునిసిపాలిటీవారు తీసుకొనని యెడల ఆ పాఠశాల మేనేజిమెంటుకు ఉద్యోగస్థులలో సగమును ప్రభుత్వమువారు బోర్డుకు నొసంగవలెనియు (3) బోర్డు హైస్కూళ్లలో 4, 5 తరగతులలో సంఖ్య 40 యున్న ఆ తరగతులు తీసివేయరాదనియు, (4) రిట్రెంచిమెంటు ఫలితముగా మూసివేయబడు నాల్గు మిడిల్ స్కూళ్ళను మూసివేయక మూడు సబ్‌జెక్టులు నడపి, అప్పటికి వాటిలో నష్టమువచ్చేచో జిల్లాలో యితర స్థలములకు మార్చవలెనియు, (5) బోర్డుకు ఫీజులు లైసెన్సులవల్ల రాబడిపోయినదిగాని, బోర్డు పన్ను సబ్సిడీని ప్రభుత్వమువారు హెచ్చువేయవలెనని కోరుటకును తీర్మానించడమైనది.

బడ్జెట్టువై ప్రభుత్వప్రశ్నలు

ఇటీవల కృష్ణాజిల్లాబోర్డువారు 1943-44 సంవత్సరానికు ప్రభుత్వమునకు పంపిన అంచనాలను ప్రభుత్వమువారు రెండవ సారియును బోర్డునకు కొన్ని మార్కులతో తిప్పి పంపిరని తెలియుచున్నది. ఈ మార్కులలో బోర్డువారు ఉపాధ్యాయుల తగ్గింపు విషయమై విద్యాశాఖవారిని సంప్రదించి, ఆలోచించలేదో, బాలురవిద్యకు ఒకే పర్యాయము తగ్గించుటకును, ఉపాధ్యాయుల తీసివేయుట ఒకే పర్యాయము చేయుటయు ఎందుకు కల్గనదో యనియు బోర్డువారు ప్రశ్నింపబడిరని తెలియుచున్నది. (స్వ. వి.)

గ్రంథాలయ శిక్షణ తరగతులు

పెదపాలెం, మార్చి 21:—

ఆంధ్రదేశ గ్రంథాలయ సంఘ కార్యదర్శి శ్రీ పాతూరి నాగభూషణముగారి ప్రకటించుచున్నారు:—

నాల్గవ గ్రంథాలయ వేసవి పాఠశాల నీ సంవత్సరము గుంటూరుజిల్లాలో జరుపనెంచుచున్నాము. సంఘాధ్యక్షులు శ్రీ కాడిచర్ల హరిసర్వోత్తమరావు ఎం. ఏ. గారు ప్రధానాచార్యులుగా నుందురు. మేనెల 1 వ తేదీనుండి 5 వారములు పాఠశాల సాగును. గ్రంథాలయ నిర్మాణము, గ్రంథాలయ నిర్వహణము (గ్రంథనిర్ణయము సహా) ప్రత్యేక గ్రంథాలయ సమస్యలు- వయోజన విద్య, వార్తాపత్రికా పఠనమునకు వలయు సామాన్య విజ్ఞానము, సంస్కృతాంధ్ర హిందీ వాఙ్మయముల చరిత్ర, హిందీ ప్రాథమిక పాఠములు ఆటలు విషయములలో కృషిచేసిన ప్రముఖులచే బోధించుట కేర్పాటులు జరుగుచున్నవి. పుస్తకాల పైంటింగు గ్రంథాలయ రిజిష్టర్లు వగైరాల నుపయోగించుట, సభలు వగైరాల నిర్వహించుట మున్నగు గ్రంథాలయ సేవకుల కవసరమగు విషయములు అనుభవజ్ఞులచే చేర్పబడును. అంతమున జరుగు పరీక్షలలో కృతార్థులైనవారికి 'గ్రంథాలయ ప్రవేశిక' పట్టము లభించును. ఇతర వివరములను తెలిసికొన గోరువారు నాకు వ్రాయవలెను.

ఆంధ్రఉపాధ్యాయుల ఫెడరేషను

గుంటూరు, మార్చి 21:—

ఆంధ్ర ఉపాధ్యాయుల కార్యనిర్వాహక వర్గ సిటీవల శ్రీయుతులు యు. వెంకటరంగయ్య ఎం. ఏ., (ఆంధ్ర విశ్వవిద్యాలయము) గారి అధ్యక్షతక్రింద సమావేశమై, పడమర గోదావరిజిల్లాఉపాధ్యాయులసంఘమువారు ఆంధ్ర ఉపాధ్యాయుల ఫెడరేషన్ను తణుకులో యేప్రిల్ 10 వ తేది జరుపు నివమయములను గూర్చి ఆలోచించిరి. పై సభ తణుకులో శ్రీయుత బి రామచంద్రారెడ్డిగారి అధ్యక్షతను జరుగునట్లును, రావుసాహెబు వెంకటనారాయణమూర్తిపంతులు ప్రారంభింపవలెననియు తీర్మానించిరి. (స్వ. వి)

శ్రీ సాంబమూర్తిగారి కార్యక్రమం

నాయకుల సమావేశానికి ఆహ్వానం

బెజవాడ, మార్చి 20:—

శ్రీ బులుసు సాంబమూర్తిగారు ప్రస్తుతము బెజవాడలో మకాం చేసియున్నారు.

రాజమండ్రిలో జరుగనున్న ఆంధ్రమహాసభ స్థాయిసంఘ సమావేశమునకు అధ్యక్షులైన సర్ విజయగారు సాంబమూర్తిగారిని ప్రత్యేకముగా ఆహ్వానించియున్నారు. సాంబమూర్తిగారు ఈనెల 24 వ తేదీన బయలుదేరి తూర్పుగోదావరిజిల్లాలోని కపిలేశ్వరమునకు పోయి అక్కడనుండి వారి స్వగ్రామమైన దూళ్లకుపోయి ఒకదినముండి రాజమండ్రి స్థాయిసంఘ సమావేశమునకు 28 వ తేదీకి వస్తారు. రాజమండ్రినుండి 30 వ తేది రాత్రి బయలుదేరి మద్రాసుకు పోదురు.

యేప్రిలు 3 వ తేదీన ఢిల్లీలో జరుగబోయే నాయకుల సమావేశమునకు శ్రీమన్ రాజగోపాలాచార్యులుగారు సాంబమూర్తిగారిని ఆహ్వానించిరి. (మా ప్రత్యేకవిలేఖరి)

బెజవాడలో అసోసియేటెడ్‌ప్రెస్ ఆఫీసు

బెజవాడ, మార్చి 20:—

ఈనెల 18 వ తేదీనుండి బెజవాడలో రాయిటరు, అసోసియేటెడు న్యూస్ యేజన్సీ ఆఫీసును ప్రారంభించిరి.

ఆఫీసు దుర్గాకళామందిరము వెనకాల లైబ్రరికాలువ ఒడ్డునున్న మేడలో ఏర్పాటుచేసిరి. ఆఫీసునందు టెలిప్రింటరు మిషనును కూడా స్థాపించిరి.

యస్. రామమణిగారు బెజవాడకార్యాలయానికి సంపాదకులుగ నున్నారు.

(మా. ప్ర. వి.)

రాజమండ్రి

మార్చి 21:—శ్రీ శ్రీపాద కామేశ్వరరావుగారు ఇన్నీసుపేటలో స్వగృహమున ఈనెల 16 వ తేదిన దివంగతులైనందులకు విచారము తెలియచ్చుటకు వారిమిత్రులు, శిష్యులు, 20 వ తేది సాయంకాలము దివంగతుర్తివారి మేడమీద సమావేశమై సానుభూతి తీర్మానము గావించిరి. సభకు శ్రీ యం. చాయప్పగారు అధ్యక్షత వహించిరి. (స్వ. వి.)

గన్నవరంతాలూకారైతుసంఘం

గన్నవరం, మార్చి 21:—

మార్చి 20 వ తారీఖున కృష్ణాజిల్లా గన్నవరంతాలూకా సాధారణసంఘసభ్యుల సభ సదరుసంఘ ఆఫీసులో రామినేని పిచ్చయ్యగారి అధ్యక్షతక్రింద జరిగినది.

నూతనసంవత్సరమునకు యీక్రిందివారిని కార్యవర్గసభ్యులుగా యెన్నుకొన్నారు.

అధ్యక్షుడు: మూరపనేని సుబ్బారావుగారు, కార్యదర్శి: అట్లూరు శ్రీనివాసరాయణగారు, సహాయకార్యదర్శి: వల్లభనేని వెంకటేశ్వరరావుగారు, కార్యవర్గసభ్యులు: హనుమోలు వెంకటేశ్వరరావు, పోలారెడ్డి సీతారామరెడ్డి, ఆరెళ్ళ నారాయణరెడ్డి, అక్కిచేని రామలింగేశ్వరరావు, నిమ్మగడ్డ సత్యనారాయణగార్లు. (ఉ. వి.)

కావలిలో ఇంటిపోదా

కావలి, మార్చి 20:—

పోలీసు సర్కిలు ఇన్సుపెక్టరు సబ్ ఇన్సుపెక్టరు సిబ్బందితో మొన్నటిదినం ఉదయం దాదాపు 4 గంటల కాలము వార్తాపత్రికల ఏజంటు శ్రీ నరుప్పాడి రంగయ్యగారి ఇంటిని పోదాచేసిరి. నిషిద్ధ కరపత్రము లేవియు కొరకకపోయెను. (స్వ. వి.)

రేపల్లెతాలూకా ఉపాధ్యాయ మహాసభ

రేపల్లె, మార్చి 21:—

రేపల్లెతాలూకా బోర్డు ప్రాథమికోపాధ్యాయ మహాసభ నిన్న హైస్కూలుభవనంలో శ్రీ పి. సుబ్బన్నపంతులు బి. ఏ. ఎల్. టి. గారి అధ్యక్షతను జయప్రదంగా జరిగెను.

శ్రీ యం. సదాశివయ్య యం. ఏ. బి. యల్. గారు (రేపల్లె డిస్ట్రిక్టు యునైటెడు మహాసభను ప్రారంభించినారు. శ్రీ కె. శివరామకృష్ణారావుగారు కార్యదర్శి నివేదిక చదివినారు.

నూతనసంవత్సరమునకు యీ సంఘమునకు అధ్యక్షులుగా శ్రీ కోటంరాజు కోటేశ్వరరావుగారు, కార్యదర్శిగా శ్రీ కామరాజుగడ్డ రామకోటేశ్వరరావుగారు ఎన్నుకొనబడిరి. (స్వ. వి.)

రేపల్లెతాలూకా రైతుసంఘ ఎన్నికలు

రేపల్లె, మార్చి 21:—

నల్లూరుపాలెం గ్రామ రైతుసంఘమునకు అధ్యక్షులుగా శ్రీ సుఖవాసి వెంకటసుబ్బయ్యగారు, కార్యదర్శిగా శ్రీ సుఖవాసి అంజయ్యగారు ఎన్నుకొనబడిరి. (స్వ. వి.)



సరదాయైన పని మరియు యుద్ధానంతరం
జీవిత హామీ!



త్రిలిదండ్రులారా! విద్యావంతులను, ఆరోగ్యవంతులను అయిన మీ కుమారులు నిరుద్యోగులై ఉంటే, అందుకు నిందార్హులు మీరే! ఎందుకంటే, ఇరువర కొద్దుకులేని అవకాశాలు లభ్యతు కలిగినవి. ఎలాటిఅవకాశాలు అని అడగండి—ప్రస్తుతానికేగాక భవిష్యత్తులోకూడ ఒడుదుడుకులులేని జీవనానికి గతిని ఉపకారశములు హిందూదేశంలో రోజురోజుకూ వృద్ధిపొందుతూన్న విమానదళములో పనిచేయడానికి సరియైన శాస్త్రజ్ఞులు చాల అవసరం.

దూరదృష్టి

దూరదృష్టిగల ప్రతి మనవుడును—ప్రతి తండ్రియు అట్టివాడై యుండవలయును—తెలుసుకోవలసిన విధి—ఈ భీకర యుద్ధానంతరం మిగిలేబూడిదనుండి అనేక క్రొత్త పరిశ్రమలు పునర్జీవనం పొందుతాయనీ, ఈ పరిశ్రమలను నడపటానికి అనేక టెక్నిషియన్లు ముఖ్యంగా అవసరమనీ అందుచేత మీవానిని వెంటనే పనిలో చేర్చుంచి, యుద్ధంతరువాత కలిగే గొప్ప అభివృద్ధికార్యక్రమంలో పాల్గొనేటట్లు చేయండి.

అతనికి ఉచితశిక్షణ, మంచిబస, ఉచితాహారం, దుస్తులు, కరుగాతి అతని తెలివితేటలనుబట్టి, చదువునుబట్టి రూ. 40-0-0 మొదలుకొని రూ. 60-0-0 వరకు నెలజీతం, ఇవన్నీ దొరకుతవి. మరియు కొన్ని సందర్భాలలో ధర్మాలుగా జీతం రూ. 265-0-0 వరకు కూడ పెరగుతుంది.

పెద్దచదువులు, అసాధారణమైన తెలివితేటలు అవసరంలేదు

18 సం॥ మొ॥ 38 వరకు వయసుకల యువకులు, స్కూలుఫైనల్ లేక పెట్రిక్యులేషన్ వరకు చదివినవారు, ఇంగ్లీషులో మంచి జ్ఞానమున్నవారు, ఇండియన్ ఎయిర్‌ఫోర్సులో శిక్షణపొందడానికి రావచ్చును.

మీవాడు తాను కోరుకున్నపని నేర్చుకోవచ్చును. ఫిట్టర్, వైర్లెస్ ఆపరేటర్, ఎలెక్ట్రీషియన్ లేక విమాన మెకానిక్, ఈలాటిపనులలో ఏదైన అతడు కోరుకొని శిక్షణ పొందగలడు.

అభివృద్ధి అతని బుద్ధిబలంమీద ఆధారపడి ఉంటుంది

బుద్ధికుశలత, చురుకుదనం చాల ముఖ్యమైన అంశాలు. మొదట ప్రాథమికశిక్షణ పూర్తియైనతరువాత మీకుమారుడు ప్రమోషన్ అనే విచ్చేసెట్లను ఎక్కడం ప్రారంభిస్తాడు. ఎంత ఎత్తుకు ఎక్కగలిగితే అంత ఎక్కువజీతం లభిస్తుంది. దీనివలన ప్రపంచశాంతి ఏర్పడిన తరువాత అతనిజీవితం అరమరలలేక హాయిగా గడచిపోవుంది.

తనదేశానికి సేవజేయడం తనకు తాను సహాయం చేసుకుంటున్నాడు. నేను కలిగిన ఇట్టి గొప్ప తరుణాలు మళ్లీ ఎప్పుడు కలుగబోవు

ఈ ప్రక్కన సూచించిన టెక్నికల్ రిక్రూటింగ్ ఆఫీసులలో ఏదైన నొకదానికి అతడు దరఖాస్తు పెట్టనగును.

విమానదళంలో టెక్నిషియన్ కావడానికి శిక్షణ

Apply to any of the following Technical Recruiting Offices:

NORTHERN AREA
30, Davis Road, Lahore.
Jamrud Road, Peshawar Cantt.
125, Market Road, Rawalpindi.
No. 2, Civil Lines, Satgodha.
Jada Road, Jhelum.
No. 1, Cantonment, Jullundur.
31, Alexandra Road, Near Butchery Ambala Cantt.
1011, Fowler Lines, Karachi Saddar.
Opposite Supply Depot, Campbellpore.
Sheepshank Road, Lucknow c/o The Administrative Commandant, Quetta.
Bungalow No. 12, Near Bhai Band Club Hyderabad (Sind)
Krishna Lodge, Near Bhed Nala Bridge, Kachchry Road, Sialkot.
Hoil House, Abbottabad.
Circular Road, Rohtak.

EASTERN AREA
Hazratganj, Lucknow.
18, Canning Road, Allahabad (U.P.)
286, Western Kutchery Rd., Meerut (U.P.)
No. 1, Lothian Road, Kashmere Gate, Delhi.
3, May Road, Hastings, Calcutta.
Secretariat Hill, Shillong (Assam)
Tan Bazar Road, Narayanganj.
Exhibition Road, Patna.

SOUTHERN AREA
Cornwallis Barracks, Trinity Road, Bangalore.
Puduper Lines, Mount Road P. O. Madras.
Trichy Road, Coimbatore.
Madura Road, Trichinopoly (Junction)
Bharat Building, Railway Station Road, Trivandrum.
Congress Office Road, Governorpet, Bezwada.

WESTERN AREA
Staunton Road, Poona.
Esplanade Maidan, Dhobi Talao, Bombay 1.
Assembly Rest House, Nagpur
Military Barracks, Khandwa (C.P.)
Lal Darwaza, Mirzapur Road, Ahmedabad.
Old Telegraph Office, Bungalow No. 39, Belgaum.

ఇండియన్ ఎయిర్‌ఫోర్సులో చేరండి

ఇది జ్ఞాపకం వుంచుకోండి:—
ప్రవీణులైన ఐ. ఎ. యఫ్. మనుషులు కమీషన్డు రాంక్సులోనికి ప్రమోషన్ పొందడానికి అర్హులగుదురు.

బహుమతి — తీరాణంతల్లితైనా, తెలుగుకంటి నీరు నిండిపోయిన తోడుకుమారి' (రెక్కపట్టు) న్యాయంగా, ఆనందిస్తుంది, ఇష్టపడుతుంది, ఇష్టపడుతుంది. ఇష్టపడుతుంది. ఇష్టపడుతుంది.